
బస్సులో సీఎం జగన్‌మోహన్‌ రెడ్డితో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


అదిగదిగో జగన్‌ మామ : ఎండలో చిన్నారులకు సీఎం జగన్‌ను చూపిస్తున్న అభిమానులు


ఆత్మీయ అభివాదం : తనను చూసేందుకు వచ్చిన అభిమానులకు నమస్కరిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి


ఉప్పొంగిన అభిమానం : సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని చూసి చేతులు ఊపుతున్న మహిళలు


సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డిని చూసేందుకు మండుటెండలో వచ్చిన మహిళలు


మేమంతా సిద్ధం అంటున్న ఓ కుటుంబం

జగనన్నకు జనహారతి

- భీమిలి నియోజకవర్గంలో ప్రతిధ్వనించిన జగన్నినాదం
- 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు విశేష స్పందన
- మండుటెండని లెక్క చేయని అభిమానం
- జగనన్నను చూసేందుకు తరలివచ్చిన దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు

భీమిలి నియోజకవర్గంలో జగన్నినాదం ప్రతిధ్వనించింది. అభిమాన నాయకుడికి ప్రజలు జనహారతి పట్టారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా తరలివచ్చిన దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు, అక్కచెల్లెమ్మలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని చూసి పరవశించిపోయారు. మా రాజన్న బిడ్డ చల్లగుండాలని... మరోమారు ముఖ్యమంత్రి కావాలని మనసారా ఆశీర్వదించారు. జగనన్నతో ఒక్క ఫొటో దిగాలని యువకులు ఉత్సాహం చూపారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా మంగళవారం పీఎం పాలెం క్రికెట్‌ స్టేడియం నుంచి బయలుదేరిన సంక్షేమ రథసారథి, సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి తగరపువలస వరకూ దారి పొడువునా ప్రజలు ఘన స్వాగతం పలికారు. జై జగన్‌.. జై జై జగన్‌.. సీఎం సీఎం... అంటూ నినాదాలతో హోరెత్తించారు. తనను చూసేందుకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ జగనన్న చేయి ఊపుతూ ఆత్మీయంగా పలకరించారు. నేనున్నానంటూ భరోసా కల్పించడంతో సంక్షేమ పాలనకు మరోమారు పట్టం కడతామని ప్రజలంతా ముక్తకంఠంతో చెప్పారు.

తగరపువలస /మధురవాడ /కొమ్మాది : మధురవాడ పరిసర ప్రాంతాలు మంగళవారం మధ్యాహ్నం మండుటెండలో సైతం జన సంద్రంతో నిండిపోయాయి. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర మధ్యాహ్నం 11 గంటలకు పీఎం పాలెం వద్ద గల డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖర రెడ్డి ఏసీఏ – వీడీసీఏ ఇంటర్నేషనల్‌ క్రికెట్‌ స్టేడియం వద్దకు చేరుకుంది. అక్కడి నుంచి మధురవాడ, కొమ్మాది, మారికవలస, బోరవానిపాలెం, బోయపాలెం మీదుగా సాగింది. రాజన్న బిడ్డను చూడగానే అభిమానులు జై జగన్‌.. జైజై జగన్‌... సీఎం సీఎం... అంటూ నినాదాలతో హోరెత్తించారు. మహిళలు, చిన్న పిల్లల తల్లులు, వృద్ధులు సైతం సీఎం జగన్‌ను చూడడానికి మధురవాడ, పీఎం పాలెం, కొమ్మాది, సాగర్‌నగర్‌, ఎండాడ పరిసర ప్రాంతాల నుంచి ఆయా వార్డుల అధ్యక్షులు పోతిన హనుమంతురావు, బొట్ట అప్పలరాజు, గాదే రోశిరెడ్డి, పోతిన శ్రీనివాసరావు, పీకేఎం పాత్రుడు, గుడ్ల పోలిరెడ్డి, కార్పొరేటర్‌ లొడగల అప్పారావు ఆధ్వర్యంలో విశేషంగా తరలివచ్చారు. బస్సు ముందుకు సాగిపోయిన తర్వాత కూడా మరింత ఆనందంతో మళ్లీ జగనన్నను చూడాలంటూ క్రికెట్‌ స్టేడియం నుంచి కొమ్మాది జంక్షన్‌ వరకు అభిమానులు పరుగులు పెట్టారు. జగనన్నను చూసేందుకు వైఎస్సార్‌ సీపీ శ్రేణులు, అభిమానులు వేలాదిగా తరలిరావడంతోపాటు తప్పెటగుళ్లు, తీన్‌మార్‌ డప్పులు, బెలూన్‌ రెపరెపలు, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఇది కదా జగనన్న మాస్‌ జాతర అనేలా సందడి నెలకొంది.

ఆనందపురంలో జగనానంద పరవశం

ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి సిద్ధం బస్సు యాత్రలో భాగంగా మంగళవారం విజయనగరం మీదుగా శ్రీకాకుళం వెళ్తూ ఆనందపురం మండలం పెద్దిపాలెం చెన్నాస్‌ కన్వెన్షన్‌ హాలులో వైఎస్సార్‌ సీపీ సోషల్‌ మీడియా సభ్యులతో సమావేశమయ్యారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారి పక్కన జెండాలు చేతపట్టి స్వాగతం పలికారు.

- ఆనందపురం కూడలి వద్ద వేచి ఉన్న అభిమానులకు సీఎం వైఎస్‌ జగన్‌ బస్సు మీద నుంచి అభివాదం చేశారు. తర్వాత బస్సు దిగాక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులను పిలిపించి పరిచయం చేశారు.
- సీఎం వైఎస్‌ జగన్‌ను చూడటానికి దారిపొడవునా అభిమానులు వేచి ఉన్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తున్నందుకు థ్యాంక్యూ సీఎం సార్‌ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.
- ఎండలను సైతం ఖాతరు చేయకుండా వృద్ధులు, దివ్యాంగులు సీఎం జగన్‌ రాక కోసం ఎదురు చూశారు.
- ఆనందపురం, పెద్దిపాలెం గ్రామాలకు వేలల్లో అభిమానులు చేరుకోవడంతో ట్రాఫిక్‌కు కాస్త అంతరాయం కలిగినా పోలీసులు చక్కదిద్దారు.
- పెద్దిపాలెంలో సమావేశం ముగిసిన తర్వాత సర్వీస్‌ రోడ్డు మీద నుంచి నేరుగా జాతీయ రహదారిపైకి చేరుకుని తగరపువలస, మహరాజుపేట మీదుగా రాజాపులోవ వద్ద విజయనగరం జిల్లాలోకి సీఎం బస్సుయాత్ర ప్రవేశించింది.

వైఎస్సార్‌ సీపీ గెలుపు ఖాయం

పీఎం పాలెం : సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు కనీవినీ ఎరుగని రీతిలో ప్రజా స్పందన లభించింది. వైఎస్సార్‌ క్రికెట్‌ స్టేడియం వద్ద ప్రియతమ నేత జగనన్నను చూడటానికి ప్రజలు మంగళవారం ఉప్పెనలా తరలివచ్చారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు రెట్టించిన ఉత్సాహంతో వైఎస్సార్‌ సీపీ నాయకులు, కార్యకర్తలను పలకరించి, ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలితోపాటు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌ సీపీ జెండా ఎగరడం ఖాయమని.., సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా వున్నారన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా భీమిలి ఎమ్మెల్యేగా తన గెలుపును ఆపలేరన్నారు. ఆయన వెంట నగరాలు కార్పొరేషన్‌ చైర్మన్‌ పోతిన శ్రీనివాసరావు, జీవీఎంసీ 8 వార్డు కార్పొరేటర్‌ లొడగల అప్పారావు, 5, 6 వార్డుల పార్టీ అధ్యక్షులు పోతిన హనుమంతురావు, బొట్ట అప్పలరాజు, నాయకులు గాదె రోశిరెడ్డి, వంకాయల మారుతీ ప్రసాద్‌, జేఎస్‌ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పింఛను డబ్బులతో మనవరాలి చదువు



నేను పుట్టుకతోనే పోలియో బాధితుడిని. ఏ పనీ చేయలేను. నా భార్య సత్యవతి హోటల్‌లో, నా కుమారుడు కొరియర్‌ బోయ్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. మా అల్లుడు, కుమార్తె చనిపోవడంతో వారి కుమార్తె అంపోలు చంద్రహాసినిని నాకు వచ్చే వైఎస్సార్‌ పెన్షన్‌ కానుక ద్వారా చదివిస్తున్నాను. అమ్మఒడి డబ్బులతో తను పుస్తకాలు, దుస్తులు కొనుక్కుంటుంది. ఆమె చదువు కోసం సీఎం జగన్‌ అందిస్తున్న పింఛన్‌, అమ్మఒడి ఎంతో ఉపయోగపడింది. నా భార్యకు కాపు నేస్తం ద్వారా రూ.60 వేలు వచ్చాయి. మాలాంటి వారికి ఇలాంటి మేలు చేసే ప్రభుత్వాలను గతంలో ఎప్పుడూ చూడలేదు. – గొర్లె ఆంజనేయులు, బొడ్డపాలెం

1.50 లక్షల మెజారిటీ ఖాయం



ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి చేపట్టిన సిద్ధం సభలు, ఇప్పుడు నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సుయాత్రకు విశేష స్పందన లభించింది. మరోపక్క ఆయన గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కారణంగా రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. చంద్రబాబు, పవన్‌లు నిలకడ లేని నాయకులు. గంటా శ్రీనివాసరావుకు ప్రజల సమస్యలు పట్టవు. ఒక్కో పంచాయతీలో 10 సార్లకు పైగా తిరిగిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు 1.50 లక్షల మెజారిటీతో గంటాపై గెలవడం ఖాయం. – కాళ్ల గౌరి, కుసులవాడ

భీమిలిలో టీడీపీ చచ్చిపోయింది



భీమిలి నియోజకర్గంలో టీడీపీ దాదాపు చచ్చిపోయింది. గంటా శ్రీనివాసరావు నాయకులను కొనుగోలు చేసి షో చేస్తున్నారు. అయిదేళ్లపాటు ప్రజల్లో ఉన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు గ్రామగ్రామాన ప్రతీ కార్యకర్త పేరు తెలుసు. గంటా శ్రీనివాసరావుకు నియోజవర్గమంతా పట్టుమని పది మంది పేర్లు కూడా తెలియవు. వైఎస్సార్‌సీపీకి సీఎం వైఎస్‌ జగనే పెద్ద ఆస్తి. 175 నియోజకవర్గాలు గెలుచుకుని చరిత్ర సృష్టించడం తథ్యం. – ఉప్పాడ రామిరెడ్డి, కల్లివానిపాలెం

కూటమిని నమ్మే స్థితి లేదు



చంద్రబాబు మరో పది పార్టీలను కలుపుకుని వచ్చినా వైఎస్సార్‌సీపీకి వచ్చిన నష్టం లేదు. అలవికాని హామీలతో 14 ఏళ్ల సీఎంగా చేసిన చంద్రబాబు ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేకపోయాడు. ప్రజలెవరూ వారి కూటమిని నమ్మే పరిస్థితి లేదు. – బోయి రమణ, గంభీరం

మరో 20 రోజులు కష్టపడతాం



మరో 20 రోజులు కష్టపడి టీడీపీ ప్రలోభాలను తిప్పికొడతాం. తల్లిదండ్రులను చూడలేని చంద్రబాబు, పవన్‌లు రాష్ట్ర ప్రజలను ఉద్ధరిస్తామంటున్నారు. ప్రజలంతా వీరికి శాశ్వతంగా విశ్రాంతి ఇవ్వాలనుకుంటున్నారు. భీమిలి పీఠంపై మళ్లీ ముత్తంశెట్టి శ్రీనివాసరావును కూర్చోబెట్టి సీఎం వైఎస్‌ జగన్‌కు కానుక ఇస్తాము. – బొట్ట రామకృష్ణ, బోయపాలెం

గంటాకు ఓటమి రుచి చూపిస్తాం



గంటా శ్రీనివాసరావుకు మొట్ట మొదటిసారిగా భీమిలి ప్రజలు ఓటమి రుచి చూపించబోతున్నారు. భూకబ్జాదారులకు ఇక్కడ చోటే లేదని మే 13న జరిగే ఎన్నికల్లో నిరూపించబోతున్నారు. గత ఎన్నికల్లో 151 సీట్లతో వైఎస్సార్‌సీపీ పంజా దెబ్బ రుచి చంద్రబాబు చూశాడు. ఈసారి ఫలితాలతో టీడీపీ కోలుకోలేని దెబ్బ తింటుంది. – బంక మహేష్‌, దుక్కవానిపాలెం

సంక్షేమం కోసం మళ్లీ జగనే రావాలి



చంద్రబాబు పాలనలో రాష్ట్రం కరువు కోరల్లో విలవిల్లాడేది. వర్షాలు పడేవి కాదు. ప్రకృతి సహకరించేది కాదు. రాష్ట్ర విభజన తర్వాత తన సామాజికవర్గం అభివృద్ధి కోసమే తపించేవాడు. సీఎం వైఎస్‌ జగన్‌ వివక్షకు, అవినీతికి తావులేకుండా 1.5 కోట్ల కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించి ఆరాధ్య దైవమయ్యారు. ఇవి కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి. – పీతల ప్రసాద్‌, గంభీరం

మాకు జగనే దేవుడు



నేను పూర్తిగా వికలాంగుడను. అమ్మ, నాన్న చనిపోయారు. భార్య పిల్లలు ఉన్నారు. ఏం చేయాలో పాలుపోని స్థితిలో సీఎం జగన్‌ మోహన్‌ రెడ్డి ద్వారా రూ.5 వేలు పెన్షన్‌ వచ్చింది. నా శక్తికొద్దీ చిన్నచిన్న పనులు చేసుకుంటున్నాను. ప్రభుత్వం ద్వారా నాకు అందాల్సిన అన్ని రకాల సదుపాయాలు అందాయి. పెన్షన్‌తోపాటు, రేషన్‌ వంటివి ఇంటికే తెచ్చి ఇస్తున్నారు. దేవుడు కన్నా నాకు, నా కుటుంబానికి జగన్‌మోహన్‌ రెడ్డి ఎక్కువే చేశారు. ఈ జన్మకి మాకు ఆయనే దేవుడు. అందుకే ఆయన్ని చూసి వెళ్దామని వచ్చాను. – బోర సోంబాబు, చంద్రంపాలెం

కుటుంబంతో సహా వచ్చాను



మేము వికలాంగులం. మాకు జగన్‌ అన్న ఫించన్‌ ఇస్తున్నారు. ఆయన పాలన, ఇతర సంక్షేమ పథకాలు చాలా బాగున్నాయి. మా లాంటి వారికి ఆయన ఇచ్చే పెన్షన్‌ కొండంత అండ. ఇల్లు కూడా వచ్చింది. ఇంకేం కావాలి. పెన్షన్‌ మరి కాస్త పెంచితే బాగుంటుంది. ఎంత ఎండ అయినా చిన్న పిల్లాడు ఉన్నా.. కుటుంబంతో సహా ఆయన్ని చూద్దామని వచ్చాము. చూశాము. చాలా ఆనందంగా ఉంది. – కొండపల్లి శ్రీనివాస్‌, పీఎం పాలెం

ఒక్కసారి చూడాలని వచ్చాం



నిత్యం ప్రజల కోసం పరితపించే ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌ రెడ్డిని ఒక్కసారి చూసేందుకు వచ్చాను. బస్సు యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఎప్పుడెప్పుడు చూస్తానా అని నిరీక్షించాను. నా కల నెరవేరింది. జీవితంలో జగనన్నను చూస్తాననుకోలేదు. ఇంత దగ్గర నుంచి జగనన్నను చూడటం ఎంతో సంతోషాన్నిచ్చింది. – వై.కుమారి, మధురవాడ

ఇలాంటి నాయకుడిని చూడలేదు



ఇలాంటి ముఖ్యమంత్రిని, నాయకుడిని గతంలో ఎన్నడూ, ఎక్కడా చూడలేదు. అడగకుండానే సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు అన్నం పెడుతున్న దేవుడు జగనన్న. మరలా జగనన్నే ముఖ్యమంత్రి కావాలి. పేదల జీవితాల్లో ఆనందాన్ని నింపిన ఆ దేవుడిని కళ్లారా చూడటానికి ఇక్కడకు వచ్చాను. – ఇల్లిపిల్లి వరలక్ష్మి, రేవళ్లపాలెం

మళ్లీ జగనే ముఖ్యమంత్రి



గత ఐదేళ్లలో మునుపెన్నడూ లేనంత మంచి సంక్షేమ పాలన సీఎం జగన్‌ ఆధ్వర్యంలో చూస్తున్నాం. మరల ఈ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎం జగనే మరోసారి ముఖ్యమంత్రి కావాలి. పేద వారి కష్టాలు తెలుసుకుని, వారికి ఏం కావాలో అడగకుండానే అందించే మంచి మనసున్న మారాజు మా జగన్‌ బాబు. పేదల బతుకులు మెరుగుపడాలంటే మళ్లీ జగనే రావాలి. – బేవర పద్మ, కొమ్మాది


మేమంతా సిద్ధం : సీఎం జగన్‌ను చూసిన ఆనందంలో నినాదాలు చేస్తున్న అభిమానులు


మది నిండా జగనన్నే : జగనన్న మాస్కులతో ఆటోలో ప్రయాణిస్తున్న యువకులు


ఆనందపురం ఫ్లై ఓవర్‌ కింద సీఎం జగన్‌ రాక కోసం ఎదురు చూస్తున్న అభిమానులు


సార్‌.. మీ ఆరోగ్యం జాగ్రత్తండి.. అంటూ ప్లకార్డు ప్రదర్శిస్తున్న ఓ మాజీ సైనికుడు


సీఎం జగన్‌మోహన్‌ రెడ్డిని చూసేందుకు జాతీయ రహదారి పక్కన నిరీక్షిస్తున్న మహిళలు, వృద్ధులు


మార్మోగిన జగన్నినాదం : సీఎం జగన్‌ రాకతో ఆనందపురంలో ఉప్పొంగిన అభిమానం


సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని సాలూరు ఎన్నికల పరిశీలకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి మంగళవారం విజయనగరంలో కలిశారు. – తగరపువలస

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం

తగరపువలస: రేఖవానిపాలెం, శింగనబంద పంచాయతీల్లో వైఎస్సార్‌ సీపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రేఖవానిపాలెంలో సర్పంచ్‌ సమ్మిడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్‌ పీతల గంగ శ్రీను, మల్లేటి హరి, పలపాల పద్మ తదితరులు ప్రచారం చేశారు. శింగనబందలో పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, జిల్లా కార్యదర్శి మద్దిల వెంకటరమణ ప్రచారం చేశారు.


రేఖవానిపాలెంలో ప్రచారంలో నాయకులు

వైఎస్సార్‌ సీపీలో భారీగా చేరికలు


టీడీపీ సానుభూతిపరులను వైఎస్సార్‌ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


తాటితూరు, మరడపాలెం, నమ్మివానిపేట నుంచి వైఎస్సార్‌ సీపీలో చేరిన యువకులతో...


ఎమ్మెల్యే ముత్తంశెట్టికి మద్దతు తెలుపుతున్న నియోజకవర్గ పాస్టర్స్‌ ఫెలోషిప్‌ సభ్యులు

- గంటా తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- నేడు నామినేషన్‌ వేస్తా... తరలిరండి
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం: భీమిలిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో మంగళవారం పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. జీవీఎంసీ 2వ వార్డుకు చెందిన టీడీపీ సానుభూతిపరులైన 30 కుటుంబాలకు చెందిన వారు వార్డు ఇన్‌చార్జి ఎస్‌.కరుణాకరరెడ్డి, అధ్యక్షుడు భాస్కర రెడ్డి, నాయకులు చిప్పాడ వెంకటేష్‌, జీరు వెంకట రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే ముత్తంశెట్టి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం జగన్‌ అమలు చేసిన పథకాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. అందువల్లే ఆయన పట్ల అందరూ ఎంతో విశ్వాసంతో ఉన్నారని, మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాను అందుబాటులో ఉండి ఎంతో అభివృద్ధి చేశానని, దీంతో ప్రజలు తన పట్ల ఆదరణ చూపుతున్నారని, దీన్ని చూసి ఓర్వలేక టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు వైఎస్సార్‌ సీపీని చాలా మంది వీడుతున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీకి చెందిన వారే ఆ పార్టీలోకి మళ్లీ చేరుతున్నారని... కానీ వారు వైఎస్సార్‌సీపీ వారని ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తప్పుడు ప్రచారాన్ని అందరూ తిప్పి కొట్టి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. బుధవారం భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వెళ్లి నామినేషన్‌ వేయనున్నట్లు తెలిపారు. చిన్నబజారు నుంచి బీచ్‌ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ రీజినల్‌ కోఆర్డినేటర్‌ వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి పాల్గొంటారని తెలిపారు. తర్వాత నామినేషన్‌ దాఖలు చేస్తానని తెలిపారు.

- తాటితూరు, మరడపాలెం, నమ్మివాని పేట ప్రాంతాల నుంచి వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు నమ్మి లక్షణరావు ఆధ్వర్యంలో 25 మంది యువకులు పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆహ్వానించి, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఆదిత్య, దివాకర్‌, కళ్యాణ్‌ పాల్గొన్నారు.

పాస్టర్స్‌ ఫెలోషిప్‌ మద్దతు

నియోజవకర్గంలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన పాస్టర్‌ ఫెలోషిప్‌కు చెందిన పాస్టర్లు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిసి తమ మద్దతు ప్రకటించారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతోపాటు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి పనితీరు కూడా ఎంతో బాగుందని కొనియాడారు. అందువల్లే తాము మద్దతు తెలుపుతున్నామని, వైఎస్సార్‌ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని ప్రకటించారు.

టీడీపీ వారిని అదే పార్టీలో చేర్చుకోవడం హాస్యాస్పదం

పద్మనాభం : మండలంలోని కొవ్వాడ పంచాయతీ సర్పంచ్‌, వార్డు మెంబర్లు మొదటి నుంచి టీడీపీకి చెందనవారని... వారు మళ్లీ టీడీపీలో చేరారని ప్రకటించుకోవడం హాస్యాస్పదమని వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. కొవ్వాడ సర్పంచ్‌, వార్డు మెంబర్లు టీడీపీ సానుభూతిపరులుగా గెలిచారని వారు తెలిపారు. గెలిచినప్పటి నుంచి సర్పంచ్‌, వార్డు మెంబర్లు టీడీపీలోనే ఉన్నారని పేర్కొన్నారు. వీరు ఎప్పుడూ వైఎస్సార్‌ సీపీ కండువా కప్పుకోలేదన్నారు. టీడీపీ గూటిలోనే ఉండి... మళ్లీ గంటా సమక్షంలో టీడీపీలో చేరారని ప్రకటనలు ఇవ్వడం సరికాదన్నారు.

'గంటా'ది చౌకబారు ప్రచారం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి గెలుపు ఖాయం

భీమునిపట్నం: ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చౌకబారు, తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఎంపీపీ దంతులూరి వాసురాజు అన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం వద్ద విలేకరులతో వాసురాజు మాట్లాడారు. నియోజకవర్గంలో టీడీపీ మద్దతుదారులు, సానుభూతిపరులనే మళ్లీ ఆ పార్టీలో చేర్చుకుంటున్నారని... కానీ గంటా సమక్షంలో వైఎస్సార్‌సీపీ నుంచి చేరుతున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దీన్ని ప్రజలెవ్వరూ నమ్మవద్దని కోరారు. వైఎస్సార్‌సీపీకి చెందిన వారు ఎవరూ పార్టీని వదిలి వెళ్లడం లేదని, కేవలం ఇలాంటి చవకబారు ప్రచారంతో లబ్ధి పొందాలని గంటా ప్రయత్నిస్తున్నాడన్నారు. ఖచ్చితంగా ఇక్కడి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మళ్లీ గెలవడం ఖాయమని, ఆయన్ను గతంలోకన్నా ఎక్కువ మెజారిటీతో గెలిపించుకుంటామని వెల్లడించారు. ఆయనతోపాటు వైస్‌ ఎంపీపీ బోని బంగారునాయుడు, వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ యలమంచిలి సూర్యనారాయణ, దాట్ల పెదబాబు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ వాసురాజు, నాయకులు

ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్‌

తగరపువలస: భీమిలి అసెంబ్లీకి మంగళవారం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో సింహాచలానికి చెందిన చొప్పల్లి శరవణ్‌ గణేష్‌, ఆనందపురం మండలం పెద్దిపాలేనికి చెందిన బావిశెట్టి రమణబాబు ఉన్నారు. వీళ్లు భీమిలి ఆర్డీవో ఎస్‌.భాస్కరరెడ్డికి తమ నామినేషన్‌ పత్రాలు అందించారు.